విలేకరులు కావలెను
TELANGANA VANI TELUGU DAILY R N I No. APTEL/2012/53127
తెలంగాణ వాణి
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
9703247143



TELANGANA VANI TELUGU DAILY R N I No. APTEL/2012/53127

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

తెలంగాణ వాణి TV
THE VOICE OF TELANGANA
ఎడిటర్ జేరిపోతుల సంపత్
9912758107

సంపుటి: 16 | సంచిక : 109 | ఆదివారం 16. 8. 2026 | ఎడిటర్‌: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00


## జనగణన-2027కు కేంద్రం రెడీ




## విద్యార్థులపై చర్యలొద్దు!



- నాకు-వారికి మధ్య బీసీఐ జోక్యమేంటి?
- నిరసన తెలిపే హక్కు విద్యార్థులకు ఉంది
- నల్సార్ వివాదంపై చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ఘాటు వ్యాఖ్యలు
- ఆదేశాలు వెనక్కి తీసుకున్నామన్న బార్ కౌన్సిల్

నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయ విద్యార్థులపై చర్యలకు సిద్ధమైన బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తీరుపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఇది నాకు, విద్యార్థులకు మధ్య ఉన్న విషయం. మా మధ్య జోక్యం చేసుకోవడానికి బార్ కౌన్సిల్ ఎవరు?" అంటూ ప్రశ్నించారు. విద్యార్థులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేశారు.

## విభజన గాయాలు.. ఎన్నో జీవితాలు ఛిద్రం

- దేశ విభజనతో కుటుంబాలు చెల్లాచెదురయ్యాయి
- భయానక పరిస్థితుల నుంచి జీవితాలను పునర్నిర్మించుకున్నారు
- బాధితుల ధైర్యం, పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం
- 'పార్టిషన్ హారర్స్ రిమెంబరెన్స్ డే' సందర్భంగా ప్రధాని





## అది మా గొంతును అణచివేసే ప్రయత్నమే - అభిజీత్ దీప్కే

కాక్రోచ్ జనతా పార్టీ అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతా శనివారం ఉదయం కొద్దిసేపు నిలిచిపోయింది. స్వాతంత్ర్య దినోత్సవం రోజున తమ గొంతును అణచివేసే ప్రయత్నం జరిగిందని ఆ పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఆరోపించారు. ఉదయం 6.16 గంటలకు ఖాతా తొలగించారని ఎక్స్‌లో ఆయన పోస్టు చేశారు. 6.45 గంటలకు ఖాతాను పునరుద్ధరించినట్లు మరో పోస్టులో తెలిపారు. ఇలాంటి చర్యలకు తాము భయపడమని దీప్కే పేర్కొన్నారు. తమను అడ్డుకోవాలనుకునేవారు స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఎంచుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రధాని మోదీ ఎర్రకోట నుంచి జాతినుద్దేశించి ప్రసంగించడానికి ముందు ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం.

దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఏ పార్టీ అధికారంలో ఉన్నా మారడం లేదని దీప్కే అన్నారు. మహారాష్ట్రలోని హింగోలి జిల్లాలోని తన సొంత గ్రామమైన సంతుక్ పింప్రీ నుంచి "స్కూల్ ఠీక్ కరో" ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై తల్లిదండ్రులు, గ్రామస్థులు, సర్పంచ్‌లు సామాజిక తనిఖీలు చేసి నిలదీయాల్సిన సమయం వచ్చిందని పిలుపునిచ్చారు. భారీ ప్రచారాలకు ఖర్చు చేసే డబ్బును గ్రామీణ పాఠశాలలు, విద్యార్థుల కోసం వెచ్చిస్తే మరింత ప్రయోజనం ఉంటుందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమం కోసం తాము బృందాలను ఏర్పాటు చేశామని, వారు గ్రామాలను సందర్శించి ప్రజల్లో చైతన్యం తీసుకువస్తారని తెలిపారు.

## భాజపా, బీఆర్ఎస్ ఒకే నాణేనికి బొమ్మా బొరుసు

### తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి

- ఈ రెండు పార్టీలు ఏనాడైనా పేదలకు సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన చేశాయా?
- "రేషన్ కార్డు అనేది కేవలం బియ్యం తెచ్చిపెట్టే సాధనం మాత్రమే కాదు.
- ఇది ప్రజల ఆత్మగౌరవం. ఎక్కడికి వెళ్లినా ఆకలి తీర్చే కార్డు.
- రేషన్ అనే వ్యవస్థను ప్రారంభించిందే కాంగ్రెస్ పార్టీ.
- ఇందిరా గాంధీని ఆదర్శంగా తీసుకొని పేదలకు మేం సంక్షేమాన్ని అందిస్తున్నాం.
- మా పథకాలపై చాలా మంది చాలారకాలుగా మాట్లాడుతున్నారు.
- భాజపా, బీఆర్ఎస్ పార్టీలను నేను ప్రశ్నిస్తున్నా..
- "వరి వేస్తే... ఉరి వేసుకున్నట్లే అని ఆనాడు కేసీఆర్ అన్నారు.
- ఆయన మాత్రం తన వందలాది ఎకరాల్లో వరి పండిస్తున్నారు
- రూ.500 బోనస్ ఇచ్చి మరీ వడ్లు మేం కొంటున్నాం.
- నేను రైతుబంధును బంద్ చేయలేదు.
- 37 నెలల్లో 70లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.36 వేల కోట్ల రైతుబంధు
- "గుడి, బడి లేని ఊరు ఉండొచ్చేమో గానీ.. ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు మాత్రం ఉండదు.



**సంగారెడ్డి: తెలంగాణ వాణి)**

భాజపా, బీఆర్ఎస్ పార్టీలు ఒకే నాణేనికి బొమ్మా బొరుసుల్లాంటివని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఈ రెండు పార్టీలు ఏనాడైనా పేదలకు సన్న బియ్యం ఇవ్వాలనే ఆలోచన చేశాయా? అని ప్రశ్నించారు. సంగారెడ్డిలో నిర్వహించిన కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. "రేషన్ కార్డు అనేది కేవలం బియ్యం తెచ్చిపెట్టే సాధనం మాత్రమే కాదు.. ఇది ప్రజల ఆత్మగౌరవం. ఎక్కడికి వెళ్లినా ఆకలి తీర్చే కార్డు. రేషన్ అనే వ్యవస్థను ప్రారంభించిందే కాంగ్రెస్ పార్టీ. ఇందిరా గాంధీని ఆదర్శంగా తీసుకొని పేదలకు మేం సంక్షేమాన్ని అందిస్తున్నాం. మా పథకాలపై చాలా మంది చాలారకాలుగా మాట్లాడుతున్నారు. భాజ పా, బీఆర్ఎస్ పార్టీలను నేను ప్రశ్నిస్తున్నా.. ఏనాడైనా పేదలకు సన్న బియ్యం ఇవ్వాలనే ఆలోచన మీకు వచ్చిందా?

## రూ.100 కోట్లిచ్చినా జగ్గారెడ్డి వంటి నేత దొరకడు

సంగారెడ్డి వేదికగా జరిగిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జగ్గారెడ్డి లాంటి నిబద్ధత గల నాయకుడిని కాపాడుకోవాల్సిన బాధ్యత పూర్తిగా సంగారెడ్డి ప్రజలపైనే ఉందని ఆయన స్పష్టం చేశారు. రూ.100 కోట్లు ఖర్చు చేసినా జగ్గారెడ్డి వంటి నాయకుడు దొరకరని ఈ సందర్భంగా సీఎం కొనియాడారు. పొరుగున ఉన్న కర్ణాటకలో బోసురాజుకు ముందుగా మంత్రి పదవి ఇచ్చి, ఆ తర్వాత ఎమ్మెల్సీని చేసిన విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణలో కూడా జగ్గారెడ్డి విషయంలో ఏదైనా జరగవచ్చని సంచలన వ్యాఖ్యలు చేశారు. గత



శాసనసభ ఎన్నికల్లో జగ్గారెడ్డి గెలిచి ఉంటే ఈపాటికి ఆయన ప్రభుత్వం లేదా పార్టీలో అత్యంత కీలకమైన పదవిలో ఉండేవారని వ్యాఖ్యానించారు.

## రాష్ట్ర నీటి హక్కుల విషయంలో రాజీ పడేది లేదు

### తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- రాష్ట్ర నీటి హక్కుల విషయంలో రాజీ పడేది లేదు
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- గోల్కొండ కోటలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడకలకు సీఎం
- విద్య, వైద్యం.. ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్య అంశాలు
- ఇప్పటికే ఉస్మానియా కొత్త ఆసుపత్రి భవనం నిర్మాణంలో ఉంది.
- 8 కొత్త మెడికల్ కాలేజీలకు భవనాలు నిర్మిస్తున్నాం.
- విద్యా సూచీలో 21వ స్థానంలో ఉన్న తెలంగాణ 14కు చేరుకుంది.
- నియోజకవర్గానికొక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టాం.
- వందకు పైగా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మించే లక్ష్యంతో ఉన్నాం.
- ప్రభుత్వ స్కూళ్లలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం పెడుతున్నాం.
- అక్రమాలు జరగకుండా టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశాం.
- మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు సీఎం కప్ పోటీలు నిర్వహించాం.
- త్వరలో జరిగే ఖేల్ ఇండియా పోటీలకు హైదరాబాద్ అతిథ్యం ఇస్తుంది.
- టీఎస్ ఐపాస్ ద్వారా రూ.1.95లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం.
- మరో 78వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయి.
- ప్రఖ్యాత సంస్థలు హైదరాబాద్ జీసీసీలు ఏర్పాటు చేస్తున్నాయి.
- నగరంలో ఇప్పటికే 355కు పైగా జీసీసీలు పనిచేస్తున్నాయి.
- అమెజాన్ సంస్థ రాష్ట్రంలో 7 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతోంది.
- కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే ఉక్కు సంకల్పంతో ఉన్నాం.
- మహిళలను ఆర్టీసీ అద్దె బస్సులకు యజమానులుగా చేశాం



## ఒక గంట సమయం ఇవ్వండి.. నాకు ఆ ఫేవర్ చేయండి

- ఎర్రకోట వేదికగా ప్రధాని మోదీ జెండావిష్కరణ
- కోటి మంది యువతకు ఏఐ నైపుణ్యాలలో శిక్షణ ఇస్తాం
- పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందిస్తాం
- పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గించడమే..
- జనగణనలో యువత చురుగ్గా పాల్గొనాలని మోదీ పిలుపు
- "నేను అందరినీ ఒక ఫేవర్ చేయాలని అడుగుతున్నాను.
- ఒక గంటా, రెండు గంటల సమయం కేటాయించండి.



ఎర్రకోట వేదికగా ప్రధాని మోదీ యువత లక్ష్యంగా పలు కార్యక్రమాలను ప్రకటించారు. కోటి మంది యువతకు ఏఐ నైపుణ్యాలలో శిక్షణ ఇస్తామని, పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందిస్తామన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గించడమే.. ఉచిత కోచింగ్ కార్యక్రమ లక్ష్యమని చెప్పారు. అలాగే ప్రస్తుతం దేశంలో జరుగుతోన్న జనగణన గురించి ప్రస్తావించారు. దానిలో యువత చురుగ్గా పాల్గొనాలని మోదీ పిలుపునిచ్చారు. "నేను అందరినీ ఒక ఫేవర్ చేయాలని అడుగుతున్నాను. ఒక గంటా, రెండు గంటల సమయం కేటాయించండి. అది దేశానికి ఎంతో ఉపయోగపడుతుంది. ఆ మాత్రం సమయం దేశాన్ని ఎలా బలోపేతం చేస్తుందా..? అని యువత ఆలోచిస్తూ ఉండొచ్చు.

## రాజ్యాంగాన్ని గౌరవించుకోవాలి

- వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగాలి
- జాతిని ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం





## కాంగ్రెస్‌ది తుమ్మితే ఊడిపోయే ప్రభుత్వం

**హైదరాబాద్ తెలంగాణ వాణి)**

పాతబస్తీ భాగ్యలక్ష్మి ఆలయం వద్ద లక్షలాది మందితో సామూహిక వందేమాతరం గీతాలాపన చేయిస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఎంఐఎం నేతలారా.. దమ్ముంటే అడ్డుకోండని సవాల్ విసిరారు. వందేమాతరం గీతాన్ని అవమానిస్తే 3 ఏళ్ల జైలు శిక్ష, జరిమానా తప్పదన్నారు. చట్ట ప్రకారం వ్యవహరించే తమను మతతత్వవాదులంటారా అని మండిపడ్డారు. స్మార్ట్ రేషన్ కార్డులపై సీఎం, మంత్రుల ఫొటోలు ఎందుకని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మితే ఊడిపోయేదని ఎద్దేవా చేశారు. కర్ణాటకలో సిద్ధరామయ్య హయాంలో రూ.వందల కోట్లతో తయారుచేసిన స్మార్ట్ కార్డులన్నీ నిరుపయోగమయ్యాయని గుర్తు చేశారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులిస్తాం

- పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి
- సంగారెడ్డిలో నిర్వహించిన కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభోత్సవం
- "ఈ రోజు చరిత్రలో పండుగలా గుర్తుండిపోతుంది.
- రాష్ట్రం ఏర్పడిన తర్వాత వచ్చిన ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు.
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 16 లక్షల కొత్త కార్డులు ఇచ్చాం.
- గతంలో రేషన్‌లో దొడ్డు బియ్యం వచ్చేవి. ఆ బియ్యాన్ని 80 శాతం మంది తినేవారు కాదు.
- కానీ, కాంగ్రెస్ సర్కార్ వచ్చాక సన్నబియ్యానికి రూ.500 బోనస్ ఇచ్చి కొంటున్నాం.
- మనిషికి ఆరు కిలోల చొప్పున ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నాం.
- దేశంలో మరే రాష్ట్రంలోనూ సన్నబియ్యం ఇవ్వడం లేదు.
- కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారి అర్హతలను పరిశీలించి కార్డులు ఇస్తాం'



## రేవంత్‌వి అసత్యాలు.. నిరుద్యోగులే గుణపాఠం చెబుతారు

- బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు
- సీఎం తన ప్రసంగంలో సంగారెడ్డి జిల్లాలోని సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టు పనుల గురించి మాట్లాడలేదు
- అసలు కాంగ్రెస్ ప్రభుత్వంలో సంగారెడ్డి జిల్లాకు ఏం చేశారో చెప్పాలి
- జిల్లాలో ఒక్క కి.మీ రోడ్డైనా వేశారా? అని ప్రశ్నించారు.
- "బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇచ్చింది
- ఇవాళ బీఆర్ఎస్ రేషన్ కార్డులు ఇవ్వలేదని అవాస్తవాలు
- కాంగ్రెస్ ప్రభుత్వం 16వేల ఉద్యోగాలు ఇచ్చిందని అసెంబ్లీలో చెప్పారు.
- సంగారెడ్డి సభలో 70వేల ఉద్యోగాలు ఇచ్చామని అంటున్నారు.
- కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి మోసగించారు.



# దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: ఎమ్మెల్యే కవ్వంపల్లి



**తిమ్మాపూర్, ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం అలుగునూరులో గ్రంథాలయం ఏర్పాటుకు కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్‌తో కలిసి స్థలాన్ని పరిశీలించారు. సదాశివపల్లి చౌరస్తా, మానకొండూరులో జరుగుతున్న డ్రైనేజీ పనులను పరిశీలించి, నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ తహసిల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్,ప్యాక్స్ చైర్మన్ గోపుమల్లారెడ్డి, పార్టీ నాయకులు పొన్నాల సంపత్, మామిడి అనిల్ కుమార్, ఎల్ ఎం డి కాలనీ జెడ్పి హై స్కూల్ హెచ్ఎం షమీం నాస్, ఉపాధ్యాయులు, జిపివో రేవంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సామాజిక స్పృహ, క్రీడాస్ఫూర్తికి అంతర్జాతీయ గుర్తింపు!

**హైదరాబాద్‌లో డాక్టర్ పోలు శంకర్‌కు ప్రతిష్టాత్మక అవార్డు ప్రదానం.**




**హుస్నాబాద్:ఆగస్టు15 (తెలంగాణ వాణి రూరల్)**
హుస్నాబాద్ మండలం తోటపల్లి గ్రామానికి చెందిన ప్రముఖులు డాక్టర్ పోలు శంకర్, సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ,క్రీడారంగంలోనూ చూపిన విశేష ప్రతిభకు అంతర్జాతీయ స్థాయి గుర్తింపును సొంతం చేసుకున్నారు. సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని కింగ్‌కోటిలో గల తెలంగాణ సారస్వత పరిషత్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆయనకు ఈ పురస్కారాన్ని అందజేశారు. డాక్టర్ శంకర్‌కు బెస్ట్ ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అచీవర్స్ అవార్డు కేటగిరీలో అవార్డుతో పాటు ప్రశంసాపత్రం మరియు జ్ఞాపికను ప్రదానం చేశారు. తోటపల్లి గ్రామం నుంచి క్రీడారంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న ఆయన, సమాజ సేవలోనూ చురుకైన పాత్ర పోషిస్తున్నారు. క్రీడలు మరియు సామాజిక సేవ ద్వారా యువతలో ఆరోగ్యం, క్రమశిక్షణ, సేవాభావం మరియు సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ పోలు శంకర్ మాట్లాడుతూ, తన కృషిని గుర్తించి ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందించడం ఎంతో ఆనందంగా ఉందని, ఇది తనకు మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా క్రీడారంగంతో పాటు సామాజిక సేవలో మరింతగా పనిచేసి ప్రజలకు, యువతకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడతానని స్పష్టం చేశారు. తోటపల్లి బిడ్డకు ఈ అంతర్జాతీయ స్థాయి పురస్కారం లభించడం పట్ల గ్రామస్థులు, క్రీడాకారులు, మిత్రులు మరియు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన అధ్యక్షులు మీసాల ప్రదీప్**



**గుండ్లపల్లి ఆగస్టు 15( తెలంగాణ వాణి ప్రతినిధి)**
డిండి మండలం చెరుకుపల్లి గ్రామంలో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. అంబేద్కర్ యువజన సంఘం చెరుకుపల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మీసాల ప్రదీప్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, యువత దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్లు, ఆటో యూనియన్ సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.

# ఘనంగా ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలు

**జమ్మికుంట, ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వొడితల ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలను జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రణవ్ బాబు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం అన్నదానం చేపట్టి ప్రజలకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# పటాన్ చెరు లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

- **ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**
- **జాతీయ జెండాను ఎగర వేసిన ఎమ్మెల్యే జిఎంఆర్**
- **అందరి సహకారంతో అభివృద్ధిలో అగ్రగామిగా పటాన్ చెరు నియోజకవర్గం.**





**పటాన్ చెరు , ఆగస్టు 15 (తెలంగాణ వాణి):**
ప్రజల సహకారం..సమష్టి కృషితో పటాన్ చెరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్తున్నామని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. 80వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయం, ఎంపీడీవో, ఎమ్మార్వో, వివిధ సంక్షేమ సంఘాల కార్యాలయాల తో పాటు, మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన పంద్రాగస్టు వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాలను ఎగురవేశారు. ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక, మార్చ్ ఫాస్ట్ కార్యక్రమాలు అందరిని అలరించాయి. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ..మినీ ఇండియా గా పేరుందిన పటాన్ చెరు లో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యను అందించేలా పటాన్ చెరు లో ప్రాథమిక పాఠశాల నుండి పీజీ కళాశాల వరకు ఆంగ్లం, తెలుగు మాధ్యమాల్లో విద్యను అందించడం జరుగుతుందన్నారు. పాలిటెక్నిక్ కళాశాల సైతం విద్యార్థులకు అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ఎంతో నమ్మకంతో వారి భవిష్యత్తు కోసం కష్టపడుతున్నారని అన్నారు. నమ్మకాన్ని ఎక్కడా వమ్ము చేయకుండా విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో చదువుకోవాలని సూచించారు. విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొంది స్తాయని తెలిపారు. క్రమం తప్పకుండా క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చన్నారు.స్థానిక స్థాయి నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగే అవకాశాలు క్రీడల ద్వారా లభిస్తాయని, ప్రతిభ కలిగిన క్రీడాకారులు ప్రపంచ వేదికపై దేశానికి, రాష్ట్రానికి, తమ తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని యువత దేశాభివృద్ధిలో భాగ స్వాములు కావాలని, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.

**క్రీడాకారుడికి 50 వేల రూపాయల ప్రోత్సాహక బహుమతి**

పటాన్ చెరు పట్టణానికి చెందిన నర్రా వీరస్వామి ఇటీవల శ్రీలంకలో జరిగిన బాడ్మింటన్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భంగా.. ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా 50వేల రూపాయల ప్రోత్సాహం గా బహుమతి అందించి అభినందనలు తెలిపారు. అనంతరం స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మార్చ్ ఫాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాలలకు మూడు లక్షల 80 వేల రూపాయల సొంత నిధులతో నగదు బహుమతులు అందజేశారు. యువజన వికాస సమితి ఆధ్వర్యంలో 80 అడుగుల జాతీయ జెండాతో ప్రత్యేక పరేడ్ అందరిని ఆకర్షించింది. మార్చ్ ఫాస్ట్ విభాగంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు ప్రథమ బహుమతి, మంజీరా హై స్కూల్ కు ద్వితీయ బహుమతి, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కి తృతీయ బహుమతి లభించింది. సాంస్కృతిక కార్యక్రమాల విభాగంలో శాంతినికేతన్ ఉన్నత పాఠశాలకు ప్రథమ బహుమతి, జిల్లా పరిషత్ హై స్కూల్ పటాన్ చెరు కు ద్వితీయ బహుమతి, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కు తృతీయ బహుమతి లభించింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, యువజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, క్రీడాకారులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# గీతంలో ఉత్సాహంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఆకట్టుకున్న కవాతు, సాంస్కృతిక కార్యక్రమాలు**

**పటాన్ చెరు, ఆగస్టు 15, (తెలంగాణ వాణి):**
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని గాంధీజీ విగ్రహం వద్ద 80 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం దేశభక్తితో, ఉత్సాహంగా, ఉద్వేగంతో జరుపుకున్నారు. ఈ వేడుకలు దేశానికి, దాని గొప్ప స్వేచ్ఛా వారసత్వానికి ఉత్సాహభరితమైన నివాళిగా విద్యార్థులు, ఉన్నతాధికారులు, అధ్యాపకులు, సిబ్బందిని ఒకచోట చేర్చాయి. వందేమాతరం జాతీయ గీతం ఆలపించడంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, 'జన గణ మన' జాతీయ గీతాన్ని ఆలపించారు. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సభికులను ఉద్దేశించి ప్రసంగించారు. స్వాతంత్ర్యం తరువాత ఎదుర్కొన్న సవాళ్ల నుంచి భారతదేశం సాధించిన గణనీయమైన పురోగతి, వివిధ రంగాలలో పెరుగుతున్న స్వావలంబన వరకు సాగిన అద్భుతమైన ప్రయాణాన్ని ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఆర్థిక స్వాతంత్ర్యం సాధించడం ఒక ముఖ్యమైన జాతీయ లక్ష్యంగా మిగిలి ఉందన్నారు. ఆవిష్కరణలు, పరిశోధనలు, వ్యవస్థాపకత ద్వారా యువతరం తమ వంతు



సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లి, మరింత బలమైన, ఆర్థికంగా స్వయం సమృద్ధి గల భారతదేశం కోసం కృషిచేయాలని ఆయన విద్యార్థులను కోరారు. ఈ వేడుకలలో క్రమశిక్షణ, అంకితభావం, జాతీయ భావనను ప్రదర్శిస్తూ ఎన్.సి.సి. క్యాడెట్లు, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, విశ్వవిద్యాలయ భద్రతా సిబ్బంది ఒక లాంఛనప్రాయ కవాతు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా,కళాకృతి స్టూడెంట్స్ క్లబ్ వారి శాస్త్రీయ నృత్య ప్రదర్శన, భద్రతా సిబ్బంది దేశభక్తి



గేయాలకు చేసిన నృత్యాలు ఆహూతులను అలరించి, పండుగ వాతావరణాన్ని మరింత పెంచాయి.వేడుకలలో భాగంగా, విశ్వవిద్యాలయానికి అంకితభావంతో సేవలందించిన భద్రతా సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. క్రమశిక్షణ, నాయకత్వం, దేశ సేవ పట్ల నిబద్ధతకు నిదర్శనంగా, ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి. క్యాడెట్ల ర్యాంక్ ప్రదానోత్సవం కూడా జరిగింది. స్టూడెంట్ లైఫ్ బృందం నిర్వహించిన ఈ వేడుకలు అల్పాహారంతో ముగిశాయి. ఈ కార్యక్రమం స్వేచ్ఛ, ఐక్యత, దేశభక్తి, బలమైన భారతదేశ నిర్మాణానికి సామూహిక బాధ్యత వంటి విలువలతో పాల్గొన్నవారిని ఉత్తేజపరిచింది.

# జమ్మికుంటలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జమ్మికుంట, ఆగస్టు 15,(తెలంగాణ వాణి ప్రతినిధి):**
స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం వద్ద శుక్రవారం జాతీయ జెండాను మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.స్థానిక గాంధీ చౌరస్తాలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి, అక్కడ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం 12వ వార్డులోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో కూడా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, మేనేజర్ జి. రాజిరెడ్డి, వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, గౌరవ కౌన్సిలర్లు, ఏఈ వికాస్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇల్లందుల రమేష్, ఆర్ఐ భాస్కర్, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జమ్మికుంటలో ఆర్టీఐ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జమ్మికుంట, ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
జమ్మికుంట మండలంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కమిటీ జాతీయ అధ్యక్షుడు చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సుర స్రవంతి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు నేదురు కుమారస్వామి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దాట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు ఎనలేనివని, వారి పోరాటాల ఫలితంగానే దేశ ప్రజలు స్వేచ్ఛను అనుభవిస్తున్నారని అన్నారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు గోవింద సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ దాట్ల దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్, ఉపాధ్యక్షుడు అంబులెన్స్ శేఖర్, హుజూరాబాద్ నియోజకవర్గ జాయింట్ సెక్రటరీ శెట్టి హరీష్, సెక్రటరీ ముజుబ్ మమ్మద్, ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు ఎరు గొండ శ్రీనివాస్, జమ్మికుంట అధ్యక్షుడు నేదురు రాజు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





# డిండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండా ఆవిష్కరించిన బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డివిఆర్**

**డిండి ఆగస్టు 15( తెలంగాణ వాణి ప్రతినిధి )**
డిండి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల శశిధర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డమీద సాయి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ పార్టీ నాయకులు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక



## ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణి

**చిలుకూరు, ఆగస్టు 15 (తెలంగాణ వాణి):**



మండల ప్రజల సమస్యలను స్థానిక స్థాయిలోనే త్వరితగతిన పరిష్కరించేందుకు ఆగస్టు 17 నుంచి ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలపై నేరుగా దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరై అర్జీలను స్వీకరించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

## చిలుకూరు మండలంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చిలుకూరు, ఆగస్టు 15 (తెలంగాణ వాణి):**

చిలుకూరు మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు, తహసీల్దార్ కార్యాలయంలో ధ్రువకుమార్, ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్ట్ యూనియన్ మండల అధ్యక్షుడు మల్లం వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ సమైక్యత, ప్రజాస్వామ్య విలువలు, స్వేచ్ఛను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు కాంపాటి గురవయ్య, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సిద్దెల శ్రీనివాస్, సాక్షి రిపోర్టర్ కొడారు బ్రహ్మం, ఈనాడు రిపోర్టర్ గోవిందా చారి, నమస్తే తెలంగాణ రిపోర్టర్ లక్ష్మణ్, విజన్ ఆంధ్ర రిపోర్టర్ కందుకూరి కృష్ణమూర్తి, తెలంగాణ వాణి పత్రికా రిపోర్టర్ దొంతగాని సైదులు, వుదయం పత్రిక రిపోర్టర్ కాంపాటి శ్రీను, ప్రజావాణి రిపోర్టర్ షేక్ మీరా, జనం సాక్షి రిపోర్టర్ వంశీకృష్ణ, నిఘానేత్రం రిపోర్టర్ కోల శ్రీనివాస్ ,నేటి సాక్షి రిపోర్టర్ ముక్క వెంకన్న, మీడియా టుడే రిపోర్టర్ వేముల వెంకట్, మీడియా టుడే జిల్లా స్టాపర్ అమరగాని కృష్ణ, ప్రజా దర్బార్ రిపోర్టర్ వీరబాబు, కుర్ర రామారావు, ప్రజా ప్రతినిధులు,వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ డ్రైవర్ కుమారుడు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం

**నర్సంపేట, ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



నర్సంపేట ఆర్టీసీ డిపో డ్రైవర్ చీకటి ప్రభాకర్ కుమారుడు చీకటి ప్రదీప్ (26) శుక్రవారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. హైదరాబాద్ నుంచి నర్సంపేటకు ద్విచక్ర వాహనంపై వస్తుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన టాటా గూడ్స్ వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. తీవ్ర గాయాలతో ప్రదీప్ అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ప్రమాదంలో ప్రదీప్‌తో పాటు ప్రయాణిస్తున్న అతని కాబోయే భార్యకు కాలు ఫ్రాక్చర్ కావడంతో పాటు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బీటెక్ పూర్తి చేసిన ప్రదీప్ హైదరాబాద్‌లోని ఓ మెడిసిన్, హెల్త్‌కేర్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నాడు. ఇటీవలే అతని వివాహం నిశ్చయమై, వచ్చే ఫిబ్రవరిలో పెళ్లి చేయాలని కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆరు నెలల క్రితమే ప్రదీప్ తల్లి అనారోగ్యంతో మృతిచెందగా, తాజాగా కుమారుడు కూడా మృతిచెందడంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రదీప్ అకాల మరణం పట్ల నర్సంపేట డిపో టి జె ఎం యు కమిటీ, ప్రభాకర్ తోటి ఉద్యోగులు, సిబ్బంది తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నాం. ప్రదీప్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆ కుటుంబానికి ధైర్యం కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నారు

## అనసూయ వ్యాఖ్యలపై మహిళా మోర్చా ఆగ్రహం



**వనపర్తి, ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

'జై శ్రీరామ్' నినాదంపై సినీ నటి అనసూయ భరద్వాజ్ చేసినట్లు ప్రచారంలో ఉన్న వ్యాఖ్యలపై వనపర్తి జిల్లా మహిళా మోర్చా నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మత విశ్వాసాలను కించపరిచే వ్యాఖ్యలు సమర్థనీయం కాదని పేర్కొంటూ వనపర్తి పట్టణంలోని కాసం ఫ్యాషన్ షాప్ ఎదుట ఉన్న అనసూయ చిత్రాలతో కూడిన ఫ్లెక్సీలను తొలగించి దహనం చేశారు. మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కల్పన మాట్లాడుతూ కోట్లాది మంది భక్తుల విశ్వాసాలకు సంబంధించిన అంశాలపై ప్రముఖులు బాధ్యతగా, సంయమనంతో మాట్లాడాలని సూచించారు. అనసూయ తన వ్యాఖ్యలపై స్పష్టత ఇవ్వాలని, భక్తుల మనోభావాలను గౌరవించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కవిత, 17వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి దుప్పల్లి నిర్మల నారాయణ, మాజీ కౌన్సిలర్ సుమిత్రమ్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అలివేల, జిల్లా కార్యదర్శి సరోజ, జిల్లా నాయకురాలు సుగురు లక్ష్మి తదితర మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## రిలయన్స్ మినీ డిపార్ట్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**హుజూర్‌నగర్, ఆగస్టు 15 (తెలంగాణ వాణి):**

హుజూర్‌నగర్ రిలయన్స్ మినీ డిపార్ట్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎం వెంకట్ రాజారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని, దేశ సమైక్యత, ప్రజాస్వామ్య విలువలు, స్వేచ్ఛను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివో బలరాం రెడ్డి, మహా పాత్ర, అదేవిధంగా సెక్యూరిటీ గార్డ్స్ ఈఎస్ఎమ్, ఎక్స్ సర్వీస్ మెన్, బెల్లంకొండ రవి, రంగారెడ్డి, సంజీవ్ కుమార్, రవీందర్ రెడ్డి అదేవిధంగా ఏజెన్సీ స్టాప్ పాల్గొన్నారు..

## జాతీయోద్యమ స్ఫూర్తితో హక్కుల కోసం పోరాడుదాం

**మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్**

**తెలంగాణ వాణి, ఉమ్మడి వరంగల్ బ్యూరో ,( ఆగస్టు 15 ) :**



జాతీయోద్యమ స్ఫూర్తితో ప్రజల హక్కుల సాధన కోసం పోరాడాలని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతమాత, మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం ఎందరో వీరుల త్యాగాల ఫలితమన్నారు. రైతులు, విద్యార్థులు తమ హక్కుల కోసం పోరాటాలు చేయాల్సిన పరిస్థితులు ఇంకా ఉన్నాయని పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ శాంతియుత ఉద్యమం ద్వారా సాధించారని, పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. తెలంగాణ ప్రజల తరఫున బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నర్సంపేట ప్రెస్ క్లబ్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**నర్సంపేట: ఆగస్టు15 (తెలంగాణ వాణి ప్రతినిధి )**



నర్సంపేట పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో 80వ.స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ముఖ్యఅతిథిగా నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి హాజరై చిత్రపటాలకు పూలమాలవేసి వందనం సమర్పించి, జాతీయ జెండాను ఎగరవేశారు.తదనంతరం ఏసీబీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకు రావడానికి ప్రయత్నం చేసిన మహనీయులు ఎందరో ఉన్నారు. దేశ సమగ్రత ప్రజాస్వామ్య పరిరక్షణలో మీడియా పాత్ర విలువైనదని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, పోలీసులు అధికారులు, ప్రెస్ క్లబ్ సభ్యులు, మీడియా మిత్రులు, తదితరులు పాల్గొన్నారు

# నేడు పరకాలకు సీఎం రేవంత్‌రెడ్డి

**400 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శ్రీకారం**

**పరకాల, ఆగస్టు 15 (తెలంగాణ వాణి)**



సీఎం ఎ.రేవంత్‌రెడ్డి ఆదివారం పరకాలలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా రూ.400 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు.సీఎం పర్యటన ఏర్పాట్లను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి శనివారం ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ సారయ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, సీపీ శ్వేతతో కలిసి పరిశీలించారు. సభా



ప్రాంగణం, హెలిప్యాడ్, పార్కింగ్, ట్రాఫిక్, భద్రత, వైద్య, తాగునీటి ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు.పరకాల వంద పడకల ఆసుపత్రి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో నియోజకవర్గానికి సుమారు 6,000 ఇళ్లు మంజూరయ్యాయని, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున సుమారు రూ.300 కోట్ల సహాయం అందనుందని వెల్లడించారు. సీఎం సభకు భారీగా ప్రజలు తరలిరానున్న నేపథ్యంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆదేశించారు.

## హన్మకొండలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

**ఉమ్మడి వరంగల్, ఆగస్టు 15 (తెలంగాణ వాణి బ్యూరో)**



హన్మకొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందన్నారు. హన్మకొండ జిల్లాలో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. దేశ సమగ్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులు, వారి కుటుంబ సభ్యులను మంత్రి, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల దేశభక్తి, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను మంత్రి అందజేశారు.కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, పోలీస్ కమిషనర్ శ్వేత, కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్న, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, డీసీపీ ధార కవిత, అదనపు కలెక్టర్ రవి, డీఆర్‌ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## ఘన్‌పూర్ రిజర్వాయర్ నుంచి 57 వేల ఎకరాలకు సాగునీరు

**జనగామ, ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



ఘన్‌పూర్ రిజర్వాయర్ నుంచి దేవాదుల సాగునీటిని 57 వేల ఎకరాల ఆయకట్టుకు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరితో కలిసి శనివారం విడుదల చేశారు. దీంతో పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాల రైతులకు సాగునీరు అందనుంది. ఈ సందర్భంగా యశస్విని రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమం, సాగునీటి సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కడియం శ్రీహరి సూచించారు. నీటి విడుదలతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేశారు.



## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**నకిరేకల్, ఆగస్టు 15 (తెలంగాణ వాణి):**

నకిరేకల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయ ఆవరణలో సబ్‌రిజిస్ట్రార్ అనూష జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి పసీయుద్దీన్, శ్రీధర్ రెడ్డి, జ్యోతి, చంద్రయ్య , రాజు, అధికారులు తదితరులు స్వతంత్ర దినోత్సవ వేడుకలో పాల్గొన్నారు.

## బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: పట్నం మహేందర్ రెడ్డి



**వనపర్తి, ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

బలహీన వర్గాలు, పేదల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ డా. పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. వనపర్తి జిల్లాలోని 15 మండలాలు, 5 మున్సిపాలిటీల పరిధిలో 1,83,013 స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డులు, అందులో కొత్తగా 26,465 కార్డులు పంపిణీ చేస్తున్నట్లు పట్నం మహేందర్ రెడ్డి తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లతో పాటు మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందన్నారు. వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

**వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్ శ్వేత.**



**హన్మకొండ ఆగస్టు 15 (తెలంగాణ వాణి టౌన్)**

వరంగల్ డీఐజీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో వరంగల్ పోలీస్ కమిషనర్, జోన్ ఫోర్ డీఐజీ ఎన్.శ్వేత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ అధికారులు సిబ్బందికి స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ మీఠాయిలను అందజేసారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ లు బాలస్వామి, సురేష్ కుమార్, హన్మకొండ, క్రైమ్, ట్రాఫిక్ ఏసీపీలు నర్సింగరావు, సదయ్య, సత్యనారాయణ,ఆర్. ఐ సతీష్ తో పాటు కార్యాలయం సూపరింటెండెంట్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ సిటీ అపార్ట్‌మెంట్స్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**తెల్లాపూర్ ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

సైబర్ సిటీ అపార్ట్‌మెంట్స్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు, వెల్లంకి కృష్ణారావు గారి ఆధ్వర్యంలో సొసైటీ సభ్యులు, సైబర్ సిటీ అపార్ట్‌మెంట్స్ నివాసితులు కలిసి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గారు జాతీయ జెండాను ఆవిష్కరించి దేశభక్తి చాటారు.వేడుకల్లో అపార్ట్‌మెంట్ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, చిన్నారులు సైతం ఎంతో ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం దేశభక్తి నినాదాలతో అపార్ట్‌మెంట్ ప్రాంగణం సందడిగా మారింది. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు

## కాకతీయ విశ్వవిద్యాలయ సైన్స్ విభాగాల డీన్‌గా ఆచార్య బి. వెంకట్రామరెడ్డి



**హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ (తెలంగాణ వాణి)**
కాకతీయ విశ్వవిద్యాలయ సైన్స్ విభాగాల డీన్‌గా ఆచార్య బి. వెంకట్రామరెడ్డిని రెండేళ్ల కాలానికి నియమిస్తూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఆచార్య వెంకట్రామరెడ్డి ప్రస్తుత డీన్ ఆచార్య జి. హనుమంత్ నుంచి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆచార్య బి. వెంకట్రామరెడ్డి గతం లో కాకతీయ విశ్వవిద్యాలయ గోదావరిఖని పీజీ సెంటర్ ప్రిన్సిపాల్, హాస్టల్ డైరెక్టర్, భౌతికశాస్త్ర విభాగాధిపతి, పాఠ్యప్రణాళికల బోర్డు చైర్మన్, అదనపు పరీక్షల నియంత్రణాధికారి, పరీక్షల నియంత్రణాధికారి, రిజిస్ట్రార్, తెలంగాణ రాష్ట్ర ఎడ్ సెట్ కన్వీనర్ వంటి కీలక బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం "ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ గా సేవలందిస్తున్నారు. మూడు దశాబ్దాలకు పైగా బోధన, పరిశోధన, పరిపాలన రంగాల్లో విశేష అనుభవం కలిగిన ఆచార్య బి. వెంకట్రామరెడ్డికి నూతన బాధ్యతలు అప్పగించడంపై విశ్వవిద్యాలయ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## హనుమాన్‌నగర్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన సామాజికవేత్త చిర్రా రమేష్

**తెలంగాణ వాణి, ఉమ్మడి వరంగల్ బ్యూరో, (ఆగస్టు 15 ) :**
80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండలోని హనుమాన్‌నగర్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సామాజికవేత్త,కాకతీయ విశ్వవిద్యాలయం విశ్రాంత ఉద్యోగి చిర్రా రమేష్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జాతీయ జెండాకు వందనం చేసి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని రమేష్ పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.ఆటో కార్మికులు ప్రజలకు అందిస్తున్న సేవలను అభినందించిన ఆయన, సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతూ పేదలు,బలహీన వర్గాలకు అండగా నిలవాలని సూచించారు.అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు.కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రతినిధులు,కార్మికులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి నినాదాలతో ఉత్సాహంగా సాగాయి.



## ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఐక్యవేదిక నుండి ముఖ్య అతిథిగా పాల్గొన్న డా" సతీష్ యాదవ్




**వనపర్తి : ఆగస్టు 15, (తెలంగాణ వాణి ప్రతినిధి)**
శేర్లింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ హైదరాబాద్ లో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వాసులు జరిపిన 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా" సతీష్ యాదవ్ త్వరలో విస్తరించబోయే సంస్థను దృష్టిలో పెట్టుకుని ప్రతి నియోజకవర్గంలో ప్రవేశించాలని అందుకు అనుగుణంగా శినివారం జరుగుతున్న స్వాతంత్ర వేడుకల్లో పాల్గొనడం జరిగిందని సతీష్ యాదవ్ తెలిపారు.అనంతరం రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్ నాగభూషణం ను ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నర్సిరెడ్డి, కార్యదర్శి లక్ష్మణ్, బుద్ధారం మహేందర్, జగత్ పల్లి రమేష్, కరుణాకర్, పెద్దగూడెం ఆంజనేయులు, జలంధర్, విశ్వనాథ్, యాదయ్య, రాజ్ కుమార్, మహబూబ్నగర్ రిటైర్డ్ రిజిస్టార్ మల్లారెడ్డి, పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఉట్నూర్, ఆగస్టు 15 (తెలంగాణ వాణి):**
ఉట్నూర్ ఐటీడీఏలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఐటీడీఏ పీవో సప్తగిరితో కలిసి పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించారు. వివిధ శాఖల ఉద్యోగులకు పీవోతో కలిసి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ రాణించాలని సూచించారు. గిరిజనుల మాతృభాషలు, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించేందుకు ఐటీడీఏ చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో గిరిజనులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మారుమూల ప్రాంతాల్లో ఉపాధ్యాయుల నియామకం, వైద్య సేవల కోసం బైక్ అంబులెన్సుల ఏర్పాటు వంటి చర్యలు చేపట్టాలని పీవోను కోరారు. నూతన ఐటీడీఏ భవనం త్వరగా పూర్తిచేసి వచ్చే ఏడాది స్వాతంత్ర్య వేడుకలు అక్కడే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో మంద మకరందు, అధికారులు, విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే దేశ భవిష్యత్తు.. క్రమశిక్షణ, దేశభక్తితో ముందుకు సాగాలి

### ఎన్‌సీసీ జనరల్ కల్నల్ ప్రేమ్‌జిత్

**నిజామాబాద్, ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
విద్యార్థులే దేశ భవిష్యత్తు అని, వారు క్రమశిక్షణ, బాధ్యత, దేశభక్తి, నైతిక విలువలతో ముందుకు సాగాలని ఎన్‌సీసీ జనరల్ కల్నల్ ప్రేమ్‌జిత్ అన్నారు. నిజామాబాద్‌లోని నిర్మల హృదయ హైస్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కల్నల్ ప్రేమ్‌జిత్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థినుల మార్చ్‌పాస్ట్‌ను పరిశీలించి అభినందించారు. దేశ ప్రగతికి విద్యార్థులు తమ ప్రతిభను వినియోగించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రెవ. సిస్టర్ సరిత సింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఎన్‌సీసీ వంటి సహపాఠ్య కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని అన్నారు. అనంతరం విద్యార్థుల దేశభక్తి గీతాలు, నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రెవ. డా. యు. నిర్మల, ప్రిన్సిపాల్ రెవ. సిస్టర్ ఇన్నాలు, తెలుగు మీడియం ఇన్‌చార్జ్ రెవ. సిస్టర్ సుందరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## ఎన్నికల హామీలు అమలు చేయాలని సైకిల్ యాత్ర

**మంచిర్యాల,ఆగస్టు 15 (తెలంగాణ వాణి)**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో బీసీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ శనివారం మంచిర్యాల ఐబీ చౌరస్తా నుంచి హాజీపూర్ మండల కేంద్రం వరకు సైకిల్ యాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడంతో పాటు బీసీ సబ్‌ప్లాన్, విద్యార్థులకు రుణాలు, బీసీ భవనాలు, ప్రత్యేక ఎంబీసీ మంత్రిత్వ శాఖ, బీసీ సంక్షేమానికి భారీగా నిధులు కేటాయిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా హామీల్లో ఒక్కటీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. హామీలను అమలు చేయకపోతే బీసీ సమాజాన్ని చైతన్యపరిచి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో మహేష్ వర్మ, పడాల శివతేజ, భీమిని రమేష్, మహమ్మద్ లతీఫ్, మంచర్ల సదానందం, తంగళ్లపెల్లి బాపు, సూరయ్య, వేముల కిరణ్, కీర్తి బిక్షపతి, న్యాయవాది కొట్టె నటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆల్ఫోర్స్ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**నిర్మల్ - భైంసా: ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీxూజు చైర్మన్ భైంసా జూనియర్ సివిల్ జడ్జి వెంకట రమణ సుహాస్,అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అరుణ,ఎస్ఐలు దయాల్,దేవరాజు,న్యాయవాది అంజద్ షేక్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చట్టాలను గౌరవించాలని,మైనర్ డ్రైవింగ్ వంటి చట్టవిరుద్ధ చర్యలకు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశాభివృద్ధిలో యువత బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గేయాలకు ప్రదర్శించిన నృత్యాలు,ప్రసంగాలు, పిరమిడ్స్,యోగా విన్యాసాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం: వేముల వీరేశం




**నిర్మల్, ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ప్రభుత్వ విప్ వేముల వీరేశం అన్నారు. సోన్ మండలం కడ్తాల్ సమీపంలోని సాగర్ కన్వెన్షన్‌లో నిర్వహించిన నూతన డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ల్లాలో మొత్తం 2,49,313 నూతన డిజిటల్ రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రేషన్ కార్డు కేవలం బియ్యం పొందేందుకే కాకుండా వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు గుర్తింపు కార్డుగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రేషన్ బియ్యాన్ని అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ రేషన్ కార్డులు అనేక ప్రభుత్వ పథకాలకు ప్రామాణికంగా ఉపయోగపడతాయని అన్నారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, ఆర్డీఓ దేవీదాస్, డిఆర్డిఓ విజయలక్ష్మి, పౌర సరఫరాల అధికారి రాజేందర్, నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ షిండే ఆనంద్ రావు పటేల్, సర్పంచ్ గుర్రం రాము, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు,సిబ్బంది, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు

## మహనీయుల త్యాగాల ఫలితమే స్వతంత్ర భారతం: ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఎందరో మహనీయుల ప్రాణత్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయం, పోలీసు ముఖ్య కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు పి మౌనిక , బి సురేందర్ రావు, ఉట్నూర్ ఎఎస్పీ రుత్విక్ సాయి కొట్టే , డీఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్ర వర్ధన్, ఎన్ వెంకట నరసయ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, చంద్రశేఖర్, సీసీ కొండరాజు, సిఐలు, ఎస్సైలు సిబ్బంది రిజర్వ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## మందమర్రి లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మందమర్రి ఆగస్టు 15 (తెలంగాణ వాణి)**
స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మందమర్రి లో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రయివేట్ కార్యలయాలతో పాటు, వివివిధ రాజకీయ పార్టీలు కార్మిక సంఘాల అధ్వవర్యం లో వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. సింగరేణి జి ఎం కార్యాలయం లో వేడుకలు నిర్వహించగా జి ఎం రాధాకృష్ణ జెండాను ఆవిష్కరించి ఉత్తమ కార్మికులకు బహుమతులను అందజేశారు. అలాగే స్థానిక పోలీస్ స్టేషన్ లో సిఐ రమేష్, తహసీల్దార్ కార్యాలయం లో ఎం ఆర్ ఓ సతీష్ కుమార్, మున్సిపల్ కార్యాలయం లో కమీషనర్ రాజలింగు లు జెండాలాను ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాల లలో విద్యార్థుల సమక్షం లో వేడుకలు జరుపుకున్నారు. వేడుకలు సందర్భంగా పట్టణ గ్రామీణ ప్రాంతాలలో త్రివర్ణ పతా క జెండాలు రెపరె పలాడాయి.పలు వీధులలో ప్రజలు జెండాలను ఆవిష్కరించి తమ దేశ భక్తిని చాటుకున్నారు.మందమర్రి ప్రెస్ క్లబ్ లో క్లబ్ అధ్యక్షులు గజ్జెల చందర్ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాటాలు త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం లభించిందని అలాంటి మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతి ఒకరు కృషి చేయాలని కోరారు.





## ఆపదలో అండగా నిలిచిన రక్తదాత ముఖిత్

**మంచిర్యాల, ఆగస్టు 15 (తెలంగాణ వాణి):**
తీవ్రమైన జ్వరంతో బాధపడుతూ ప్లేట్‌లెట్స్ 15 వేలకే పడిపోయిన 15 ఏళ్ల చిన్నారికి అత్యవసర సమయంలో ప్లేట్‌లెట్స్ దానం చేసి అబ్దుల్ ముఖిత్ ప్రాణదాతగా నిలిచారు. చిన్నారి పరిస్థితి విషమంగా మారడంతో కుటుంబ సభ్యులు రహీమ్ బ్లడ్ ఆర్గనైజర్ (ఆర్‌బీఓ) ఫౌండర్ అబ్దుల్ రహీమ్‌ను సంప్రదించారు.పరిస్థితి తీవ్రతను గుర్తించిన అబ్దుల్ రహీమ్ వెంటనే తన మిత్రుడు, రక్తదాత అబ్దుల్ ముఖిత్‌కు సమాచారం అందించారు. స్పందించిన ముఖిత్ ఆలస్యం చేయకుండా రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌కు చేరుకుని తన బి పాజిటివ్ ప్లేట్‌లెట్స్‌ను దానం చేశారు. సకాలంలో ప్లేట్‌లెట్స్ అందడంతో చిన్నారి ప్రాణాలను కాపాడేందుకు సహాయపడిన అబ్దుల్ ముఖిత్‌ను కుటుంబ సభ్యులు, వర్మ, అబ్దుల్ రహీమ్, పాషా, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది అభినందిస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా అబ్దుల్ రహీమ్, రక్తదాత అబ్దుల్ ముఖిత్ మాట్లాడుతూ ప్రస్తుతం జ్వరాలు విస్తృతంగా వ్యాపిస్తున్న నేపథ్యంలో ప్రజలు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం, ప్లేట్‌లెట్స్ అవసరమైన వారికి అండగా నిలిచేందుకు యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.

## మాంసం విక్రయించిన హోటల్ సీజ్



**రామకృష్ణాపూర్,ఆగస్టు 15 (తెలంగాణ వాణి)**
స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలో మాంసం విక్రయాలు చేపట్టరాదని క్యాతనపల్లి పురపాలక సంఘం అధికారులు ముందస్తుగా ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికీ నిబంధనలను ఉల్లంఘిస్తూ పట్టణంలోని గద్దెరగాడి ప్రాంతంలో ఉన్న జేపీ ఫుడ్ కోర్ట్‌లో చికెన్ బిర్యానీ, చికెన్ నూడుల్స్, చికెన్ రైస్ విక్రయిస్తున్నట్లు మున్సిపల్ అధికారులకు సమాచారం అందింది.సమాచారం మేరకు సానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆర్. సునీల్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ (ఓఎస్) బి. సంతోష్, సానిటేషన్ జవాన్ (ఓఎస్) ఈ. శ్రీను హోటల్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాంసాహార పదార్థాల విక్రయాలు జరుగుతున్నట్లు నిర్ధారించారు. దీంతో నిబంధనలను ఉల్లంఘించిన హోటల్‌ను అధికారులు సీజ్ చేశారు.హోటల్‌లో విక్రయానికి ఉంచిన చికెన్ బిర్యానీ, చికెన్ నూడుల్స్, చికెన్ రైస్ తదితర మాంసాహార పదార్థాలను స్వాధీనం చేసుకుని డంప్‌యార్డుకు తరలించారు. అనంతరం వాటిని డంప్‌యార్డులో పూడ్చిపెట్టారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మున్సిపల్ నిబంధనలను ఉల్లంఘించి మాంసం విక్రయాలు చేపట్టినందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే హోటళ్లు, మాంసం విక్రయ కేంద్రాలపై ఇకపై కూడా తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు చేపడతామని మున్సిపల్ అధికారులు స్పష్టం చేశారు.

## టీఎన్జీవో భవన్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



**మంచిర్యాల, ఆగస్టు 15 (తెలంగాణ వాణి):**
80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాల టీఎన్జీవో భవన్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుని, దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ యూనిట్ల నాయకులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సాయినాథ్ టవర్స్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.



**నిజామాబాద్ సిటీ ఆగస్టు 15 (తెలంగాణ వాణి)**
నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్ శ్రీనగర్ కాలనీలో గల సాయినాథ్ టవర్స్ అపార్ట్మెంట్ లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అపార్ట్మెంట్ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించి, వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా అపార్ట్మెంట్ కమిటీ అధ్యక్షులు కే. వి.రఘు మాట్లాడుతూ, ఎందరో త్యాగ ధనుల పోరాట ఫలితంగా భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశభక్తి పెంపొందే విధంగా వందేమాతరం గీతాన్ని ఆలపించడం జరిగిందన్నారు. జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం స్వీట్లు పంచుకొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు.ఈ పంద్రాగస్టు వేడుకల్లో అపార్ట్మెంట్ ప్రతినిధులు పెంటూ మోహన్, ప్రశాంత్, రమణ, జనార్ధన్, సత్యనారాయణ, రమేష్, రవి, శారద, రోజా, ఆశారాణి పాల్గొన్నారు.

తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక



## కన్నుల పండుగగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహణ
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ



**ఆదిలాబాద్, ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఆదిలాబాద్ పట్టణంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం వైభవంగా నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రజలకు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లా అభివృద్ధికి అధికారులు, సిబ్బంది మరింత అంకితభావంతో కృషి చేయాలని కోరారు. వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గేయాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి ప్రభుత్వ సలహాదారు, కలెక్టర్, ఎస్పీలు ప్రశంసా పత్రాలు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను కూడా సత్కరించారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన అభివృద్ధి ప్రదర్శన స్టాళ్లను సందర్శించారు. పోలీస్ శాఖ నిర్వహించిన ఆకర్షణీయ పరేడ్ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, ఆర్.ఎస్. చిత్రు, ఏ ఎస్పీలు మౌనిక, రుత్విక్ సాయి కోటే, డి ఎఫ్ వో చిన్న విశ్వనాథ్ భూసా రెడ్డి, ఆర్డీఓ జగదీశ్వర్ రావు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

### త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి



**నిజామాబాద్, ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు అనంతరం వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన అభివృద్ధి ప్రదర్శన స్టాళ్లు, శకటాలను ఆయన సందర్శించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు, పోలీసు సిబ్బందికి పతకాలు అందజేశారు. స్వాతంత్ర్య సమరయోధులు, వారి కుటుంబ సభ్యులను సన్మానించారు. విద్యార్థుల దేశభక్తి గేయాలు, సాంస్కృతిక ప్రదర్శనలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కంజర రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, విశ్వ వికాస్ హైస్కూల్, నవీపేట్ జెడ్పీ బాలికల హైస్కూల్, టైం స్కూల్ విద్యార్థుల ప్రదర్శనలను ముఖ్య అతిథి, అధికారులు అభినందించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ, ఆర్.భూపతి రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, నగర మేయర్ ఉమారాణి, రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, అదనపు కలెక్టర్ భుజంగరావు, డీఎఫ్ఓ ప్రశాంత్ బాజీరావు పాటిల్ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ట్రైనీ కలెక్టర్ సురేష్, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ట్రైనీ ఆర్డీఓ సందీప్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

## జెండా ఆవిష్కరించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్



**నాగిరెడ్డిపేట మండలం ఆగస్టు 15:( తెలంగాణ వాణి ప్రతినిధి )**
నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ జెండాను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా శ్రీధర్ వాళ్ళు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులకు అమరవీరులను ఎల్లప్పుడూ మర్చిపోవదని కొనియాడారు . మండలంలోని ప్రతి గ్రామంలో పాఠశాలల్లో ఘనంగా ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు . స్వాతంత్రాన్ని తెచ్చి పెట్టిన మహానీయులను స్మరించుకుంటూ, నివాళు లర్పించారు .ఇట్టి కార్యక్రమంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రామచందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి ,దివిటి కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు .

## చదివిన బడికే ఆసరాగా 1987--88 పదో తరగతి బ్యాచ్




**హావేలి ఘనపూర్, ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
మెదక్ జిల్లా హావేలి ఘనపూర్ మండలం సర్దన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిథిలావస్థకు చేరిన మూడు గదుల మరమ్మతుల కోసం 1987--88 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ.1 లక్ష విరాళం అందించారు.్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాల సిబ్బందికి ఈ మొత్తాన్ని అందజేశారు. తాము చదువుకున్న పాఠశాల జ్ఞాపకాలను కాపాడుకోవాలనే ఉద్దేశంతో మరమ్మతులకు సహకరించామని పూర్వ విద్యార్థులు తెలిపారు. పాఠశాల సిబ్బంది వారిని అభినందిస్తూ, మరిన్ని నిధులు అవసరమని పేర్కొన్నారు.

## పండుగ వాతావరణంలో అట్టహాసంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### డిజిటల్ కార్డులతో పారదర్శకత, జవాబుదారీతనం:

### ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి





**నిజామాబాద్, ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిజామాబాద్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. భూమారెడ్డి కన్వెన్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందజేశారు. సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డులతో ప్రజా పంపిణీ వ్యవస్థలో మరింత పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతుందని అన్నారు. పేదలకు అందించే సన్నబియ్యం పక్కదారి పట్టకుండా అధికారులు పకడ్బందీగా పర్యవేక్షించాలని సూచించారు. స్మార్ట్ కార్డుతో లబ్ధిదారులు సౌకర్యవంతంగా రేషన్ పొందవచ్చన్నారు. కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో 4.77 లక్షల కుటుంబాలకు డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులు కేటాయించామని తెలిపారు. ఆధునిక సాంకేతికతతో రూపొందించిన కార్డుల ద్వారా నకిలీ, బినామీ కార్డులు, అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ ఉమారాణి, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కేశ వేణు, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, విజయ కుమారి, ట్రైనీ ఆర్డీఓ సందీప్, డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్, మున్సిపల్ చైర్ పర్సన్లు, కార్పొరేటర్లు కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచ్ లు, రేషన్ డీలర్లు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**రాయికోడ్ :ఆగష్టు 15(తెలంగాణ వాణి ప్రతినిధి )**
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ,ఎంఆర్ ఓ కార్యాలయాలలో శనివారం నాడు ఎంపీడీఓ మాసూద్ షరీఫ్, ఎంఆర్ ఓ ఆశజ్యోతి మండల నాయకులతో కలిసి జెండాలను ఆవిష్కరించి 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల ప్రాథమిక పాఠశాలలో నాయకులతో కలిసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకున్నారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు దేశభక్తిని ప్రతిబింబించేలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు తదితర స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో ఆకట్టుకున్నారు. చిన్నారుల ప్రదర్శనలు, దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ వినయ్, వీరభద్ర ఆలయ చైర్మన్ సతీష్ కులకర్ణి, వైస్ చైర్మన్ భీమన్న, మాజీ సర్పంచ్ కేదారినాథ్ పాటిల్, ఏఏపిసి చైర్మన్ గోపాల్, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు రాజు,అబేద్,యువ నాయకులు తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే దేశభక్తి, జాతీయ సమైక్యత,స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల పట్ల గౌరవం పెంపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ వారికి ప్రోత్సాహం అందించారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఆగస్టు 15 ( తెలంగాణ వాణి ప్రతినిధి)**
చిట్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆగస్టు 15న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిట్యాల మండల ప్రెస్ క్లబ్--2 ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్--2 అధ్యక్షులు శీలపాక ప్రణీత్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రణీత్ కుమార్ మాట్లాడుతూ దేశ ప్రజలంతా ఐకమత్యం, సోదరభావంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని, 1947 ఆగస్టు 15న భారత్ బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందిన చారిత్రక ఘట్టాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్--2 ఉపాధ్యక్షులు జీడి సురేష్, ప్రధాన కార్యదర్శి నేరెళ్ల ఓదెలు, కోశాధికారి పాముకుంట్ల చందర్, ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు, కార్యవర్గ సభ్యులు గుర్రపు తిరుపతి, మైదం మహేష్, జన్నె యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులతో పేదలకు మరింత ప్రయోజనం

### పేదల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి




**నల్లగొండ, ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
నల్లగొండ కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో శనివారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందించడంతో పాటు కార్డుదారులకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డు జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, అర్హులు దరఖాస్తు చేసుకుంటే త్వరితగతిన పరిశీలించి కార్డులు మంజూరు చేస్తామని చెప్పారు. నల్లగొండ జిల్లాలో కొత్తగా 81,279 రేషన్ కార్డులు మంజూరు చేయడంతో 2,38,171 మంది లబ్ధి పొందుతున్నారని మంత్రి వివరించారు. పేదల సంక్షేమం కోసం రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, రైతు భరోసా వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. నల్లగొండ జిల్లాను గుడిసెలు లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని, ప్రతి ఎకరాకు సాగునీరు అందించేలా ప్రాజెక్టులను పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. అంతకుముందు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నీలగిరి మహిళా సమాఖ్య పెట్రోల్ బంకును ప్రారంభించడంతో పాటు సూపర్ మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గొల్లగూడలో 552 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అందజేశారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ నకిలీ కార్డులకు అడ్డుకట్ట వేసేలా తొమ్మిది భద్రతా ప్రమాణాలతో స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందించినట్లు తెలిపారు. జిల్లాలోని 1,051 రేషన్ దుకాణాల ద్వారా సుమారు 5.41 లక్షల మంది కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.

## ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస పత్రం పొందిన మండల ప్రత్యేక అధికారి సురేందర్

**నాగిరెడ్డిపేట మండలం ఆగస్టు 15:( తెలంగాణ వాణి ప్రతినిధి)**




స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రం అందజేశారు . ఇందులో భాగంగా నాగిరెడ్డిపేట ప్రత్యేక అధికారి డిఎల్పిఓ సురేందర్ కు ఉత్తమ ఉద్యోగి ప్రశంసా పత్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు . ఈ సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు అభినందనలు తెలిపారు .

## విధి నిర్వహణలో ప్రత్యేక ముద్ర.. ప్రజలకు అండగా ఖేడ్ సీఐ శ్రీనివాస్ రెడ్డి

**నారాయణఖేడ్, ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న నారాయణఖేడ్ సీఐ శ్రీనివాస్ రెడ్డి స్థానికంగా ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడంలో ఆయన చొరవ చూపుతున్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను సానుకూలంగా విని, చట్టపరమైన పరిష్కారం చూపేందుకు కృషి చేస్తున్నారు. మహిళలు, వృద్ధులు, యువతకు సైబర్ నేరాలు, మహిళల భద్రత, మత్తు పదార్థాల నివారణ, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎలాంటి సమస్య ఎదురైనా ప్రజలు పోలీసులను సంప్రదించాలని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా సమాచారం అందించాలని సీఐ సూచిస్తున్నారు. ప్రజలకు రక్షణ, బాధితులకు భరోసా, నేరాల నియంత్రణే లక్ష్యంగా సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తున్న ఆయన తీరుపై స్థానికులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.



## భైంసా మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**నిర్మల్ - భైంసా: ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ తూమొల్ల దత్తాత్రి జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల సేవలను స్మరించుకోవాలని అన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్,వైస్ చైర్మన్ మీర్జా ఇద్రీస్ బెగ్,కౌన్సిలర్లు,మున్సిపల్ సిబ్బంది, కార్మికులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక



**లక్షెట్టిపేట, ఆగష్టు 15(తెలంగాణ వాణి).**
: ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ భవన్ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా బోనగిరి కుమార్, ప్రధాన కార్యదర్శిగా దూడ సందీప్ కుమార్, గౌరవ అధ్యక్షులుగా చీకటి తిరుపతి, కోశాధికారిగా వొజ్జల(చింతల) శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా బోనగిరి మహేష్, ఉపాధ్యక్షులుగా కొండజీ శ్రీనివాస్, బోరె రమేష్, ప్రధాన సలహాదారులుగా నేరెళ్ల లక్ష్మీ రాజం, సలహాదారులుగా మల్యాల సంతోష్, పిట్టల రాకేష్, ప్రచార కార్యదర్శిగా చీకటి సాయి కిరణ్ లను ఎన్నుకున్నారు. 2026 నుంచి 2028 వరకు నూతనంగా ఎన్నికైన ఈ కార్యవర్గానికి పలువురు శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బోనగిరి కుమార్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో పని చేసే పాత్రికేయులు తమ జీవితంలో ఎదురయ్యే కష్ట, నష్టాలకు బెదిరిపోవద్దన్నారు. మహాత్మ గాంధీ చెప్పినట్లు సేవా గుణంతో పాత్రికేయులుగా పని చేయాలని నూతన కమిటీకి, సభ్యులకు సూచించారు. సమాజం కోసం పని చేసే క్రమంలో ఎన్నో రకాల ఇబ్బందులుంటాయని తెలిపారు. పాత్రికేయునిగా మన వంతు కర్తవ్యం నిర్వర్తిస్తే సమాజ సేవ చేసినట్లేనని మార్గ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు తిరుపతి, ప్రసాద్, శ్రీనివాస్,రాజశేఖర్, నారాయణ తదితరులున్నారు.

## కన్నుల పండుగగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఘనంగా నిర్వహణ



**నిర్మల్, ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ వేముల వీరేశం జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేముల వీరేశం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరేలా అధికారులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. విద్యార్థుల దేశభక్తి సాంస్కృతిక ప్రదర్శనలు, పోలీస్ పరేడ్ ఆకట్టుకున్నాయి. వివిధ శాఖల శకటాలు, స్టాళ్లను సందర్శించారు. జిల్లా మహిళా సంఘాలకు మంజూరైన రూ.50 కోట్ల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో అదనపు కలెక్టర్ లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఏఎస్పి సాయి కిరణ్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ హక్కులపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి: జడ్జి హేమలత

**నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**



**నర్సాపూర్, ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
మెదక్ జిల్లా నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి ఎం. హేమలత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలపై పౌరులకు అవగాహన ఉండాలని సూచించారు. చట్టాన్ని గౌరవిస్తూ సమాజంలో శాంతి, న్యాయం, సమానత్వం నెలకొనేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి. శ్రీనివాస్ గౌడ్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం దేశభక్తి నినాదాలతో కోర్టు ప్రాంగణం మార్మోగింది.

## నారాయణఖేడ్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**నారాయణఖేడ్, ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
నారాయణఖేడ్ పట్టణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, పోలీస్ ఉన్నతాధికారులు, అధికారులు, ప్రజలు, వివిధ శాఖల సిబ్బంది సమక్షంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ముఖ్య అతిథులు పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి ,పోలీస్ ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**బుగ్గారం, ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు జరిగిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నగునూరి నర్సగౌడ్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్సగౌడ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల సేవలు చిరస్మరణీయమన్నారు. మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ వంటి నాయకుల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ నక్క రాజవ్వ రాజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల సుభాష్, ఉప సర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్, మండల నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అనంతరం మిఠాయిలు పంచుకుని స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ఇంజపురి వసంతకు కవి పద్మ పురస్కారం.



**హుస్నాబాద్ ఆగస్టు 15 (తెలంగాణ వాణి ఆర్ సి)**
హుస్నాబాద్ ఆగస్టు 15: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ గజల్ కవయిత్రి ఇంజపురి వసంతకు కవి పద్మ పురస్కారం లభించింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతి మెయిన్ హాల్‌లో నిర్వహించినమాతృభూమికి మంగళహారతి కార్యక్రమంలో ఆమెను ఘనంగా సత్కరించారు. తెలుగు సాహిత్యం, కవితా రంగానికి ఇంజపురి వసంత అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ అఖిల భారతీయ పద్మశాలి సంక్షేమ సంఘం, సూరేపల్లి రాములమ్మ ఉమెన్ వెల్ఫేర్ ట్రస్ట్ సంయుక్తంగా ఈ పురస్కారాన్నిఅందజేశారు. అఖిలభారతీయపద్మశాలిసంక్షేమ సంఘంఅధ్యక్షుడు తుమ్మసత్యనారాయణ,సూరేపల్లి రాములమ్మ ఉమెన్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షుడురవికుమార్ పురస్కారం ప్రదానం చేసి ఇంజపురి వసంతను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కవులు, సాహితీవేత్తలు, సామాజిక సేవకులు, ప్రముఖులు పాల్గొని ఇంజపురి వసంతనుఅభినందించారు. గజల్ కవితా రంగంలో ఆమె చేస్తున్న కృషిని కొనియాడారు. ఈసందర్భంగా హుస్నాబాద్ ప్రాంతానికి చెందినకవులు,కళాకారులు, మేధావులు పలువురు వసంతనుఅభినందించారు.

## రాజారంపల్లిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఎండపల్లి, ఆగస్టు 15 (తెలంగాణ వాణి):**
జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలోని ఎండపల్లి మండల కేంద్రంతో పాటు రాజారంపల్లిలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజారంపల్లిలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గెల్లు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై ఉదయ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, ముఖ్య అతిథిగా మద్దుల గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, యువత, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండపల్లి మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు సంగ రమేష్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి, నాయకులు గూడా రాంరెడ్డి, కొంగల జగదీశ్వర్ రెడ్డి, గాజుల విజయ్, సోమిశెట్టి రమేష్, గెల్లు శ్రీనివాస్, రంగు తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షుడు చంద్రమౌళి, సుద్దమల్ల వంశీ, కందికట్ల రాజేశం, మ్యాకల సంజీవ్, సంతోష్, అశోక్, చంద్రారెడ్డిలతో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మరోవైపు రాజారంపల్లి గ్రామంలోని ఆదర్శనగర్ వివేకానంద విగ్రహం వద్ద 'ఆదర్శ యూత్' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎస్ఐ చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాజారంపల్లి సర్పంచ్ సంగ రమేష్, ఉపసర్పంచ్ మెరుగు జానీ, యూత్ సభ్యులు సామంతుల సాగర్, మణిదీప్, పలువురు ప్రజాప్రతినిధులు, యూత్ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## వీణవంక లో ప్రణవ్ బాబు జన్మదినం సందర్భంగా రక్తదానం

**వీణవంక, ఆగస్టు 15 ( తెలంగాణ వాణి ప్రతినిధి)**
హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వొడితల ప్రణవ్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్పందన సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు పట్ల ఉన్న అభిమానం, ప్రేమతో వీణవంక టౌన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ మోటం శ్రీనివాస్ రక్తదానం చేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మోటం శ్రీనివాస్ మాట్లాడుతూ.. వొడితల ప్రణవ్ బాబు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, భవిష్యత్‌లో మరింతగా పేద ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో ప్రణవ్ బాబు హుజురాబాద్ ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజలకు మరింత సేవ చేయాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్



మదాసి సునీల్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి, వీణవంక మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**కోరుట్ల రూరల్ ఆగస్టు 15 (తెలంగాణ వాణి)**
మండలంలోని ఆయా గ్రామాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రామకృష్ణ, గ్రామ పంచాయతీల్లో సర్పంచులు,ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, యూత్ సంఘాల ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వీట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల సేవలను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ




భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగాల ఫలితమే మన స్వాతంత్ర్యం: పుల్కం రాజు



**వేములవాడ, ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఎందరో మహనీయుల ప్రాణత్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సారథ్యంలో వేములవాడ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, సింగిల్ విండో సొసైటీ, మున్నూరు కాపు సంఘం భవనం వద్ద జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లోనూ చైర్మన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు, స్థానిక ప్రజలతో కలిసి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. మహనీయుల ఆశయ సాధనకు అందరం కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ లోకేష్, కోఆప్షన్ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, వివిద పార్టీల నాయకులు మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గడ్డపోతారంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**'వికసిత్ భారత్' లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలి: బిజెపి కన్వీనర్ మద్దూరి రాజు**

**పటాన్ చెరు, ఆగస్టు 15, (తెలంగాణ వాణి)**
: గడ్డ పోతారం మున్సిపాలిటీ పరిధిలోని బిజెపి కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మున్సిపాలిటీ బిజెపి కన్వీనర్, అధ్యక్షులు మద్దూరి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మద్దూరి రాజు మాట్లాడుతూ... దేశ స్వేచ్ఛ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, ప్రధాని నరేంద్ర మోదీ ఆలోచనల ప్రకారం 'వికసిత్ భారత్' లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మద్దూరి లక్ష్మణ్ రావు, శక్తి కేంద్రం



ఇంచార్జి మద్దూరి పటేల్ బాలయ్య, మండల నాయకులు మద్దూరి మహేష్, బూత్ అధ్యక్షులు వెంకటేష్, శంకర్, సీనియర్ నాయకులు మద్దూరి పటేల్ దాస్, నార బోయిని రవి, మాజీ బూత్ అధ్యక్షులు చిట్కూల్ భాను, యువ నాయకులు ఎం.పి. శ్రీకాంత్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**వేములవాడ,ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి) :**
ఎందరో మహనీయుల త్యాగాలు, అమరవీరుల ప్రాణత్యాగాల ఫలితంగా సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టీయూడబ్ల్యూజే హెచ్ 143 వేములవాడ ప్రెస్ క్లబ్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ గీతాన్ని విద్యార్థినీలు ఆలపించగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొలిపాక నరసయ్య మూడు రంగుల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా, నరసయ్య లు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరంలో దేశం కోసం కుల, మత,వర్ణ తేడాలు లేకుండా తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. అమరవీరుల ఆశయ సాధన కోసం దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుతూ, సమగ్ర అభివృద్ధి, సంక్షేమం, స్వేచ్ఛ, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. యువతకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామి



దేశంగా నిలిపేందుకు ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. స్వాతంత్ర్య సంగ్రామంలో దేశం కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన ప్రతి ఒక్క అమరవీరుడికి తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ల సంఘం పక్షాన ఘన నివాళు లర్పించారు. దేశ ప్రగతిలో జర్నలిస్టులు కూడా బాధ్యతాయుత పాత్ర పోషిస్తూ ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ కార్యవర్గం సభ్యులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.



## జమ్మికుంట మార్కెట్‌లో ఘనంగా ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలు

**జమ్మికుంట, ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలను జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ ఆవరణలో శనివారం ఘనంగా నిర్వహించారు. మార్కెట్ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్వప్న సదానందం మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రణవ్ బాబు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు, సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గాయాలైన పలువురుని పరామర్శించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్



**కోరుట్ల రూరల్ ఆగస్టు 15 (తెలంగాణ వాణి)**
మండలంలోని కల్లూరు గ్రామంలో బైక్ ప్రమాదంలో తీవ్ర గాయాలైన ఎర్ర అనిల్, వనతడుపుల గంగాధర్ లను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పరామర్శించారు. సందర్భంగా వారిని యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, పార్టీ అండగా ఉంటుందని ధైర్యాన్ని ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ కల్లూరు మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య,రాజ నర్స య్య జోగిని పెల్లి ఉపసర్పంచ్ వేల్పుల అంబేద్కర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి: కలెక్టర్ చంద్రశేఖర్



**నల్లగొండ, ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలను ప్రజలకు మరింత చేరువ చేసి జిల్లా అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. యువతను దేశాభివృద్ధికి అవకాశంగా మలచుకోవాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేసి సంక్షేమ పథకాలను అర్హులకు అందించాలని కోరారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి దశరథ్, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు



**డిండి, ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
డిండి మండలం చెరుకుపల్లి గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సర్పంచ్ మీసాల రామచంద్రయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాలల్లో నిర్వహించిన వేడుకలకు హాజరైన సర్పంచ్.. గత ఏడాది పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందించారు. మొదటి బహుమతిగా రూ. 2,016, ద్వితీయ బహుమతిగా రూ. 1,016 అందజేశారు. మాజీ ఎంపీటీసీ తూము వసంతపతమ్మ కూడా విద్యార్థులకు రూ. 3,016, రూ. 2,016, రూ. 1,016 చొప్పున ప్రోత్సాహకాలు అందించారు. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామని, విద్యార్థులకు భవిష్యత్తులో కెరీర్ గైడెన్స్, కౌన్సెలింగ్, మోటివేషన్ తరగతులు నిర్వహిస్తామని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు పాల్గొన్నారు.



## పీఎం శ్రీ నిధులు హెచ్ఎం హెడ్మాస్టర్ గన్నేరు సార్ నిర్లక్ష్యం

**నర్సాపూర్/ కౌడిపల్లి / ఆగస్టు15 (తెలంగాణ వాడిని దినపత్రిక)**
మెదక్ జిల్లా కౌడిపల్లి మండల్ గ్రామం భుజరంపేట గ్రామ సర్పంచ్ పట్ల శ్రీనివాస్ ఉపసర్పంచ్ కౌడిపల్లి గోపాల్ ప్రియం శ్రీ ఫిఫ్త్ క్లాస్ దాకా ఉండడంతో పిల్లల తల్లిదండ్రులు అగ్రం వ్యక్తం చేశారు పీఎం శ్రీ నిధులు ఎటుపోయి ఫిఫ్త్ క్లాస్ కు అ ఆ లు రావడం లేదు అంటూ వ్యక్తం చేశారు సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వాడు సభ్యులు ఎం కిసాన్ సమ్మర్ నిధి పథకం ద్వారా వచ్చిన నిధులు ఎటుపాయే అంటూ గ్రామ పెద్దలు చిన్నలు పేరెంట్స్ ఒకటికి ఒకటి లేదంటూ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు ఉప సర్పంచ్ సభ అనుసంధానంలో ఫిఫ్త్ క్లాస్ కు అ ఆ లు రావడం లేదు అంటూ దీనికి కారణం హెడ్మాస్టరు అంటూ హెచ్ఎం గణే సార్ పేరెంట్స్ సార్ అంటూ ఏదైనా అడుగుతే మాకేం తెలవదు అంటూ పట్టించుకోవడం లేదు దీనికి ప్రభుత్వమే నిర్లక్ష్యమా లేక ఇంకా వేరే ఇతరులు కారణమా ఎంఈఓ కు తెలపడం జరిగింది

## సర్పంచ్ పట్లోళ్ల శ్రీనివాస్ ఉప సర్పంచ్ కోడిపల్లి గోపాల్ చేతుల అవార్డు




**మెదక్/ నర్సాపూర్/ కౌడిపల్లి / ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం గ్రామం భుజంపేట గ్రామపంచాయతీ పట్లోళ్ల శ్రీనివాస్ సర్పంచ్ ఉప సర్పంచ్ కౌడిపల్లి గోపాల్ వార్డు మెంబర్లు యూనియన్ యూనియన్ అధ్యక్షులు మహిళా సంఘం అధ్యక్షురాలు యూత్ మెంబర్స్ అందరి ఆధ్వర్యంలో గణతంత్ర సందర్భంగా 80వ సంవత్సర ఉప సర్పంచ్ గోపాల్ ఆహ్వానం :- టెన్త్ క్లాస్ ఫస్ట్ ప్రైజ్ మన్నేశారిక 3000 ఫస్ట్ ప్రైజ్ (2) సెకండ్ ప్రైజ్ షాలోమి ముత్యాల 2000 థర్డ్ ప్రైజ్ చింతల మాధవి1000 ఉప సర్పంచ్ చేతుల మీదు సర్పంచ్ చేతుల హెచ్ఎం సునీత పొట్లోల్ల శ్రీనివాస్ చేతుల గ్రామ సెక్రటరీ చేతుల మీదుగా స్కూలుకు మంచి పేరు తేవాలని ఉపసర్పంచ్ మరియు సర్పంచి గ్రామ అందరి ఆధ్వర్యంలో యూనియన్ ఇతర సంఘాల అధ్యక్షులు అందరూ కలిసి స్కూల్ స్కూల్ ఫస్ట్ పేరు తేవాలని గ్రామం బుజంపేట ఎప్పుడు ముందు ఉండాలని గ్రామ సర్పంచి మరియు ఉప సర్పంచ్ గణతంత్ర దినోత్సవ సందర్భంగా అవార్డు ఇవ్వడం జరిగింది

## ఉత్తమ ఏపీఎంగా బొమ్మ మురహరికి ఉద్యోగ అవార్డు



**రాజాపేట, ఆగస్టు 15 (తెలంగాణ వాణి విలేకరి):**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలానికి చెందిన వెలుగు సంస్థ ఏపీఎం బొమ్మ మురహరికి ఉత్తమ ఉద్యోగి అవార్డు లభించింది. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో డీఆర్డీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు ఉత్తమ ఏపీఎం అవార్డును అందజేశారు. ఈ అవార్డును ఎమ్మెల్సీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బొమ్మ మురహరి స్వీకరించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచి ఉత్తమ సేవలు అందించినందుకు ఈ అవార్డు లభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు.

## అంతర్గాంలో ఘనంగా బీజేపీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**పెద్దపల్లి , ఆగస్టు 15: (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి )**
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.దేశ అభివృద్ధి, సమగ్ర ప్రగతి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. దేశభక్తి, జాతీయ సమైక్యత, ప్రజాసేవ వంటి విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అంతర్గాం మండల అధ్యక్షుడు బోడకుంట సుభాష్, మండల ప్రధాన కార్యదర్శి కొల్లూరి లక్ష్మణ్, మేడిపల్లి అంజి, బాలసాని సత్యనారాయణ, దిగట్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాల ఆవిష్కరణ



**మల్లాపూర్:ఆగస్టు15 (తెలంగాణ వాణి)**
మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో శనివారం 80 స్వతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈసందర్భంగ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్,పోలీస్ స్టేషన్,మండల ఆరోగ్య కేంద్రం,ఐకెపి,వ్యవసాయ శాఖ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు అన్ని గ్రామాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి మిఠాయిలను పంపించేసినారు.

# అనాథలకు అండగా నిలిచే ఆపన్నహస్తం.. ప్రణవ్ బాబు

### సత్యసాయి సాధన మానసిక వికలాంగుల పాఠశాలలో ఘనంగా జన్మదిన వేడుకలు

**జమ్మికుంట, ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
జమ్మికుంట మండలంలోని సత్యసాయి సాధన మానసిక వికలాంగుల పాఠశాలలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఒడితల ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేల్పుల ప్రశాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి, వారితో కలిసి జన్మదిన వేడుకలు జరిపారు.
ఈ సందర్భంగా వేల్పుల ప్రశాంత్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రణవ్ బాబు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రజా సేవలో నిరంతరం ముందుండే ప్రణవ్ బాబు హుజురాబాద్ నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తున్నారని కొనియాడారు.
ప్రజలు తమ సమస్యలను తీసుకుని ప్రణవ్ బాబును ఆశ్రయిస్తే, సమస్య ఏదైనా పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పనిచేసే మనసున్న నాయకుడని ప్రశంసించారు. ముఖ్యంగా పేదలు, బలహీన వర్గాలు, ఆపదలో ఉన్న వారికి సహాయం చేయాలనే మంచి మనసుతో ఆయన ముందుకు సాగుతున్నారని అన్నారు. ప్రజల కష్టాన్ని తన



కష్టంగా భావించి స్పందించే నాయకత్వం ప్రణవ్ బాబుకే సొంతమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మాచనపల్లి సర్పంచ్ పర్లపెల్లి విజయ్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఓరుగంటి రవీందర్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడిపాటి సత్యనారాయణ రెడ్డి, సంపత్ రెడ్డి, ముష్క సదయ్య, ఇటికల సదానందం, గండు మధుకర్, యూత్ కాంగ్రెస్ నాయకులు వేల్పుల గణేష్ యాదవ్, బోలవేన రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- **సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి దామోదర రాజనర్సింహ**
- **స్వయం సహాయక సంఘాలకు రూ.225 కోట్ల రుణాలు**

**సంగారెడ్డి, ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వేచ్ఛ లభించిందని, వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ, రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళా సాధికారతలో భాగంగా స్వయం సహాయక సంఘాలకు రూ.225 కోట్ల రుణాల చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ




కనబరిచిన విద్యార్థులకు మంత్రి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, టీజీఐ ఐ సీ మాజీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఫహీం, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి, అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

**పెద్దపల్లి :ఆగస్టు,15(తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని యువజన కాంగ్రెస్ నాయకులు అలకుంట రాజేశం ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అలకుంట రాజేశం జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, యువత దేశభక్తి, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.దేశ ప్రగతిలో యువత కీలక పాత్ర పోషించాలని, సమాజ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు దొబ్బాల తరుణ్ కుమార్, రఘు, అలకుంట శ్రీను,



రాకేష్, దొబ్బాల వంశీ, మహేష్, ఉదయ్, అజయ్, వేణు ముదిరాజ్, నరేష్ నాయక్, కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, యువకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎండపల్లి మండల కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఎండపల్లి, ఆగస్టు 15 (తెలంగాణ వాణి):**
జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలోని ఎండపల్లి మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దొండ కృపాకర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్ జెండా ఆవిష్కరించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అవినాష్, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ



నాయకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.



## సంఘమిత్ర యూత్ నూతన కార్యవర్గానికి సన్మానం

**రాయికల్: ఆగస్టు 15(తెలంగాణ వాణి):**
సంఘమిత్ర యూత్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.యూత్ అధ్యక్షుడుగా జిల్లాల చిన్న మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడుగా పడిగెల జితేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎద్దండి జితేందర్ రెడ్డి,కోశాధికారిగా బొడగం తిరుపతి రెడ్డి కార్యవర్గ సభ్యులుగా తురగ శ్రీనివాస రెడ్డి,కొయ్యడి జైపాల్ రెడ్డి,తురగ నవీన్ రెడ్డి, బోడగం శ్రీకాంత్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వీరికి స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కట్కం రవి,వైస్ చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు.వారు మాట్లాడుతూ యూత్ అభివృద్ధికి పాటుపడాలని వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించి మంచి పేరు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శివాజీ గోనేకాపు రెడ్డి సంఘం సభ్యులు,సంఘమిత్ర శివాజీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## పటాన్ చెరు లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**పటాన్ చెరు, ఆగస్టు 15, (తెలంగాణ వాణి):**
80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, తాత జైపాల్ తో కలిసి పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్. పటాన్ చెరు పట్టణ వ్యాప్తంగా దేశభక్తి, జాతీయ స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఘనంగా నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ కార్యాలయం, చైతన్య నగర్, సారాయి ముదిరాజ్ భవన్, హనుమాన్ వ్యాయామశాల, వివేకానంద ఇండోర్ స్టేడియం, లేబర్ అడ్డా, ఎం డీ ఆర్ ఫౌండేషన్ కార్యాలయం, తదితర ప్రాంతాల్లో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసి ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యం విద్యాభివృద్ధికి నిరంతరం కృషి

### సర్పంచ్ పులి రాజు



**రాజపేట ఆగస్టు: 15(తెలంగాణ వాణి విలేకరి)**
మండల కేంద్రంలో నమిలె సర్పంచ్ పులి రాజు ముదిరాజ్ తన నెల గౌరవ వేతనం రూ.6,500 రూపాయలను ఎంపీపీ ఎస్ నమిలె పాఠశాల వాలంటీర్ మంత్రి నగేష్ కు అందజేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తూ, ప్రభుత్వ ఎ శాలల అభివృద్ధికి సర్పంచ్ పులి రాజు ముదిరాజ్ చూపుతున్న చొరవ అభినందనీయం విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యం విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## ప్రభుత్వ బడుల్లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు




**తిమ్మాపూర్, ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
తిమ్మాపూర్ మండలంలోని నేదునూర్, నుస్తులాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాలను ఆవిష్కరించగా, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు దాతలు, ప్రజాప్రతినిధులు నగదు ప్రోత్సాహకాలు అందించారు. నేదునూర్‌లో సర్పంచ్ నీలం చంద్రారెడ్డి తన తల్లి జ్ఞాపకార్థం అఖిలకు రూ.5 వేలు, పూజితకు రూ.3 వేలు, హాసినికి రూ.2 వేల చొప్పున బహుమతులు అందించారు. పాఠశాలకు నూతన ఎలక్ట్రికల్ బెల్‌ను విరాళంగా అందించారు. నుస్తులాపూర్‌లోనూ టాపర్లకు నగదు బహుమతులు అందజేశారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఓవరాల్ టాపర్‌కు సర్పంచ్ సంధ్య శ్రీనివాస్‌రావు, విద్యాదాత కొంటు నర్సింహం చెరో రూ.50 వేల చొప్పున మొత్తం రూ.లక్ష నగదు బహుమతి అందిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, పూర్వ విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

### జాతీయ జెండాల ఆవిష్కరణ.



**ఇబ్రహీంపట్నం:ఆగస్టు15 (తెలంగాణ వాణి)**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో శనివారం 80 స్వతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం తహసిల్దార్ వరప్రసాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చిప్ప గణేష్ పోలీస్ స్టేషన్ ఎస్సై నవీన్ కుమార్ మండల ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ హరీష్ కుమార్,ఐకెపి, వ్యవసాయ శాఖ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గూడ శ్రీకాంత్ రెడ్డి తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయంలో కంతి ల్యాడ మోహన్ రెడ్డి వివిధ కుల సంఘాలలో అన్ని గ్రామాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి మిఠాయిలను పంపిణీచేసినారు

## పేద ప్రజల కోసం పోరాడిన మల్లాని యాదగిరి కుమార్ మృతి బాధాకరం



**హైదరాబాద్/శేరిలింగంపల్లి, ఆగస్టు 15 (తెలంగాణ వాణి విలేకరి):**
ఎర్రజెండా పట్టి పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నాలుగు దశాబ్దాలుగా పోరాడిన ఎంసీపీఐ(యూ) సీనియర్ నాయకుడు మల్లాని యాదగిరి కుమార్ మృతి బాధాకరమని గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ అన్నారు. మియాపూర్ అంబేద్కర్‌నగర్‌కు చెందిన యాదగిరి కుమార్ అనారోగ్యంతో ఆగస్టు 14న మృతి చెందారు. ఆయన అంత్యక్రియల సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు మియాపూర్ నుంచి స్మశానవాటిక వరకు ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. భూ పోరాటాలు, ప్రజా ఉద్యమాల్లో యాదగిరి కుమార్ కీలక పాత్ర పోషించారని, పేదలు, వలస జీవులకు ఇళ్లు, ఇళ్ల స్థలాల కోసం పోరాడారని గుర్తు చేశారు. ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమన్నారు. ఎంసీపీఐ(యూ) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ యాదగిరి కుమార్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. రాష్ట్ర, గ్రేటర్ హైదరాబాద్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక



# హైదరాబాదీ వైబ్ కనిపిస్తుంది!



ఎంసీ హరి, మనోజ్, శశిధర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'అమీర్ లోగ్'. రమణారెడ్డి సోమ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి మాధవి రెడ్డి సోమ నిర్మాత. రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా సంస్థ ఈ చిత్రాన్ని ఈ నెల 21న విడుదల చేస్తున్నది. గురువారం ట్రైలర్‌ను విడుదల చేశారు. దర్శకుడు రమణారెడ్డి చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'హైదరాబాదీ వైబ్ ఉన్న సినిమా ఇది. ఇక్కడ ప్రజల జీవితానికి ప్రతీకలా ఉంటుంది. ఈ కథలో అన్ని రకాల ఎమోషన్స్ ఉంటాయి. హైదరాబాదీ నేటివిటీ అందరిని మెప్పిస్తుంది' అన్నారు. బస్తీలో పుట్టి పెరిగిన తాను..ఓ బస్తీ కథతో తయారైన సినిమాలో నటించడం ఆనందంగా ఉందని హీరో ఎంసీ హరి పేర్కొన్నారు. వేద జలంధర్, రావణ్ నిట్టూరు, విశ్వేందర్ రెడ్డి, సాయియోగి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: స్మరణ్‌సాయి, దర్శకత్వం: రమణా రెడ్డి సోమ.



# కర్నల్ వెంకట్‌రెడ్డి కామెడీ

అగ్ర కథానాయకుడు వెంకటేశ్, నందమూరి కల్యాణ్‌రామ్ కాంబినేషన్‌లో అగ్ర దర్శకుడు అనిల్ రావిపూడి ఓ భారీ వినోదాత్మక మల్టీస్టారర్‌ని తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. వెంకీ సరసన కీర్తి సురేశ్, కల్యాణ్‌రామ్‌కి జోడీగా కృతి శెట్టి నటిస్తున్న ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. 40ఏండ్ల సినీ ప్రస్థానాన్ని వెంకటేశ్ పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం ఆయన ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఇండియన్ ఆర్మీ యూనిఫామ్‌లో, సన్ గ్లాసెస్, స్కార్ఫ్ ధరించి పవర్‌ఫుల్‌గా కనిపిస్తున్న వెంకటేశ్‌ని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. ఓ స్పోర్ట్ యుటిలిటి వెహికల్ పక్కన నిల్చుని సీరియస్‌గా చూస్తున్న ఆయన లుక్‌ని బట్టి ఇందులో రగ్గడ్ మిలటరీ ఆఫీసర్‌గా వెంకటేశ్ కనిపించబోతున్నారనే విషయం అర్థమవుతున్నది. కౌంటర్ టెర్రరిజం, హోస్టేజ్ నెగోషియేషన్‌లో నిపుణుడైన 'కర్నల్ వెంకట్‌రెడ్డి'గా ఈ పోస్టర్ ద్వారా వెంకటేశ్‌ని పరిచయం చేశారు. వెంకీ, కల్యాణ్‌రామ్ మధ్య ఉండే కెమిస్ట్రీ, కామెడీ సినిమాకు మరింత బలాన్ని చేకూర్చనున్నాయని, హ్యూమర్, ఎమోషన్స్, ఫ్యామిలీ డ్రామాతో సాగే అనిల్ రావిపూడి మార్క్ ఎంటర్‌టైనర్ ఇదని మేకర్స్ చెబుతున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల కానున్న ఈ చిత్రానికి కెమెరా: సమీర్‌రెడ్డి, సంగీతం: జీవీ ప్రకాశ్‌కుమార్, సమర్పణ: సురేశ్ ప్రొడక్షన్స్, జీ స్టూడియోస్, శ్రీమతి అర్చన.



# పోతురాజు ఆహార్యంలో మేఘాంశ్

రియల్‌స్టార్ శ్రీహరి తనయుడు మేఘాంశ్ శ్రీహరి హీరోగా ఓ రస్టిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ తెరకెక్కుతున్నది. లెల్లా రోహిత్ దర్శకుడు. లెల్లా రాహుల్ నిర్మాత. ఆగస్ట్ 15న శ్రీహరి జయంతిని పురస్కరించుకొని తెలంగాణ సంస్కృతిలో భాగమైన పోతురాజు ఆహార్యంలో ఉన్న మేఘాంశ్ శ్రీహరి ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. పోతురాజు గెటప్‌లో మేఘాంశ్ కనిపిస్తుండగా, అతని నేపథ్యంలో శ్రీహరి కూడా కనిపిస్తుండటం ఈ ఫస్ట్‌లుక్‌కి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇప్పటికే 50శాతం ఈ సినిమా షూటింగ్‌ని పూర్తి చేసుకున్నదని, త్వరలోనే టైటిల్ గ్లింప్స్‌ని కూడా విడుదల చేస్తామని మేకర్స్ ప్రకటించారు. ఈ గ్లింప్స్ ద్వారా ఈ సినిమాలోని హీరో ప్రపంచాన్ని ఆవిష్కరించనున్నట్టు వారు తెలిపారు.



# కీర్తి నిజంగా వేరే లెవల్

కీర్తిసురేశ్ తెరపైనే కాదు. రియల్ లైఫ్‌లోనూ షార్ప్‌గా ఉంటారు. తనపై వచ్చే విమర్శలను తిప్పికొట్టడంలో ఆమె శైలి ప్రత్యేకంగా ఉంటుంది. తాజాగా ఆమె నాని హీరోగా నటిస్తున్న 'ది ప్యారడైజ్' సినిమాలో భాగమైంది. ఆ సినిమాలోని ఓ ప్రత్యేక గీతంలో కీర్తి సురేశ్ నర్తించింది. ఈ విషయంపై ఓ యువతి.. అవకాశాలు లేక ఐటమ్ సాంగ్ చేసిందంటూ కీర్తి సురేశ్‌ని విమర్శిస్తూ తన ఇన్‌స్టాలో ఓ వీడియోని షేర్ చేసింది. పైగా 'ది ప్యారడైజ్' సినిమాను కన్నడ సినిమాగా ఆమె ఆ వీడియోలో పేర్కొన్నది. ఈ విమర్శపై కీర్తి సురేశ్ కూల్‌గా తనదైన శైలిలో సమాధానమిచ్చింది. 'ది ప్యారడైజ్'ని కన్నడ సినిమా అనడంపై 'వేరే లెవల్..' అంటూ కీర్తి సెటైర్ విసిరింది. 'చిన్న కరెక్షన్.. నాని నటిస్తున్న తెలుగు సిని మా.. కన్నడ సినిమా కాదు' అంటూ కౌంటరిచ్చింది. అంతే.. సరిగ్గా చెప్పావ్ అన్నట్టుగా పలువురు నెటిజన్లు కీర్తి సురేశ్‌ని అభినందిస్తూ కామెంట్లు పెడుతున్నారు.

# తెలంగాణ ప్రేమకథ శనార్తి



'రాజు వెడ్స్ రాంబాయి' ఫేమ్ అఖిల్‌రాజ్, తెలంగాణ జానపద గీతాల ద్వారా పేరు తెచ్చుకున్న నాగదుర్గ జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'శనార్తి' శుక్రవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. సంపత్‌నంది టీమ్ వర్క్స్, శ్రీధనలక్ష్మి ప్రొడక్షన్స్ పతాకాలపై కేవీ శ్రీధర్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రాజ్‌గణేష్ దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. ఈ సందర్భంగా ఆవిష్కరించిన టైటిల్ పోస్టర్ 'ఏ టేల్ ఆఫ్ కల్చర్' అనే ట్యాగ్‌లైన్‌తో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, వేడుకల్ని ప్రతిబింబించేలా ఉంది. అగ్ర దర్శకుడు, చిత్ర నిర్మాతల్లో ఒకరైన సంపత్‌నంది చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'తెలంగాణ పల్లెల్లో ప్రజలు ఆత్మీయంగా పలకరించుకునే సందర్భంలో ఉపయోగించే పదం 'శనార్తి'. ఈ ప్రేమకథకు ఈ పదం అచ్చంగా సరిపోతుంది. అఖిల్‌రాజ్-నాగదుర్గ జోడీ ఈ కథకు బాగా కుదిరారు' అన్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో వెల్లడించనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: సురేష్ బొబ్బిలి, సమర్పణ: ఆదిత్య మూవీస్, దర్శకత్వం: రాజ్‌గణేష్ ఉప్పునూత

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com